క్లుప్తంగా

పుల్లలచెరువు ఎస్ఐకి ప్రశంస పత్రం



ఎస్పీ నుంచి ప్రశంస పత్రం అందుకుంటున్న ఎస్ఐ శ్రీహరి

పుల్లలచెరువు: పుల్లలచెరువు స్టేషన్‌పరిధిలో పలు కేసుల్లో సత్వర దర్యాప్తు పూర్తి చేసి, న్యాయ స్థానాల్లో చార్జిషీట్లు దాఖలు చేసినందుకు, అధికారులు ఆదేశాలను పాటిస్తూ, వృత్తి పట్ల నిబద్ధత కలిగిన పుల్లలచెరువు ఎస్ఐ వై. శ్రీహరిని ఎస్పీ మలికా గర్గ్ అభినందించారు. ఒంగోలు జరిగిన కార్యక్రమంలో ఎస్పీ చేతులమీదగా ప్రశంసపత్రాన్ని మంగళవారం అందుకున్నారు.

తహసీల్దార్‌కు ఎన్‌జీఓ నాయకుల సన్మానం

పొదిలి: తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల కొత్తగా బాధ్యతలు తీసుకున్న తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డిని బుధవారం ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు నారు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి షేక్ నాగూర్‌వలి, గౌరవాధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహిమాన్, ఉపాధ్యక్షులు షేక్ కరీముల్లా, షేక్ అబ్దుల్ ఆరిఫ్, సీహెచ్ వెంకటేశ్వర్లు, నాగేంద్రం, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.పద్మ పాల్గొన్నారు.

రాచర్ల ఎస్సైగా కృష్ణ పావని

రాచర్ల: రాచర్ల నూతన ఎస్సైగా కృష్ణ పావని బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాచర్లలో ఎస్సైగా పనిచేస్తున్న మహేష్ గిద్దలూరుకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో కృష్ణపావని బాధ్యతలు స్వీకరించారు. రాచర్ల పోలీసు స్టేషన్‌కు మొట్టమొదటి మహిళా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

గిద్దలూరు తహసీల్దార్‌గా సీతారామయ్య

గిద్దలూరు రూరల్: తహసీల్దార్‌గా సీతారామయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఒంగోలు కలెక్టర్ ఆఫీసులో పనిచేస్తునన్న సీతారామయ్య గిద్దలూరుకు బదిలీ కాగా ఇక్కడ పనిచేస్తున్న కె.వియజకుమారి ఒంగోలు కలెక్టర్ ఆఫీసుకు బదిలీపై వెళ్లారు. ఆ మేరకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సీతారామయ్య వీఆర్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

గ్రామాల్లో ఉపాధి పనుల తనిఖీ

దొనకొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను డీఆర్‌పీలు, వీఎస్ఏలు రెండు రోజుల నుంచి తనిఖీలు చేపట్టారు. 1 ఏప్రిల్ 2022 నుంచి 30 మార్చి 2023 వరకు చేసిన పనులను కొలతలు తీసుకుని నమోదు చేశారు. ఎస్ఆర్‌పీ సుమన్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో వీఎస్ఏలు చదివి వినిపించారు. 2వ తేదీ ఉపాధి కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహించటం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ పాల్గొని మీ సమస్యలు అధికారుల ముందు వెల్లడించవచ్చని వీఎస్ఏలు తెలిపారు.

సింగిల్ సిలిండర్ వినియోగదారులకు అవకాశం

పొదిలి: సింగిల్ సిలిండర్ గ్యాస్ వినియోగదారులకు మంచి అవకాశం వచ్చిందని కరుణా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సాయి రాజేశ్వరరావు తెలిపారు. 5 కేజీ, 10 కేజీ, 14.2 కేజీల సిలిడర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యంత సురక్షితమైన 10 కేజీల ఫైబర్ సిలిండర్లకు ఇండియన్ కార్పొరేషన్ వారు అనుమతి ఇచ్చారన్నారు.

నూతన తహసీల్దార్‌ను కలిసిన నాయకులు

దొనకొండ: ప్రభు చారిటబుల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు ఆదిమూలపు ప్రభుదాసు సమక్షంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ యం.సువర్ణను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించి మెమెంటో అందజేశారు. మల్లెల ఆనంద్‌కుమార్, కె.ఐజక్, ఎగ్గొని రవికుమార్ ఉన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



కోలాట ప్రదర్శన చేస్తున్న మహిళా కళాకారులు

ముండ్లమూరు: మండలంలోని పెద ఉల్లగల్లు గ్రామంలో శీలక్ష్మీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి 16వ వార్షికోత్సం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు బత్తుల వెంకట్రావు, నాగమల్లేశ్వరి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలచే కోలాట కార్యక్రమం నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటాన్ని తిలకించారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంకు రుణాలు

- ఎస్‌బీఐ జీఎం నారాయణ శర్మ
- రూ.22 కోట్ల చెక్కులు అందచేత



చెక్కులు అందిచేస్తున్న ఎస్‌బీఐ జీఎం, డీజీఎం

మార్కాపురం: మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంకు రుణాలు ఉపయోగపడతాయని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ నారాయణశర్మ, డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్‌బీఐ బజారు బ్రాంచ్ ఆవరణలో ఎస్‌హెచ్ గ్రూప్‌లకు 22 కోట్ల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులు అందించారు. వారు మాట్లాడుతూ వ్యాపారాభివృద్ధికి ఎస్‌బీఐ సహకారం అందిస్తోందని, తీసుకున్న రుణాలతో తాము అనుకున్న వ్యాపారాలను ప్రారంభించి అభివృద్ధి చెందుతూ రుణాలు సక్రమంగా చెల్లించాలని కోరారు. మొత్తం 17 గ్రూపులకు రుణాలు అందించినట్లు మేనేజర్ ప్రసన్నకుమార్ తెలిపారు. డ్వాక్రా గ్రూప్ మహిళలు వివిధ రకాల యూనిట్లు స్థాపించుకోవాలని కోరారు. వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం రమేష్, తర్లుపాడు మేనేజర్ దేవరకొండ బాబు, ఫీల్డ్ ఆఫీసర్లు రాజేష్, లక్ష్మణరావు, తర్లుపాడు ఏపీఎం పిచ్చయ్య, సీసీలు ఎలీషా, మానోకుమారి, సాయిలు, నాగబూషణం పాల్గొన్నారు. మహిళలు తయారు చేసిన వెదురుబుట్టలను పరిశీలించి వారిని అభినందించారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ పరమేశ్వరరావు

తర్లుపాడు: నవరత్నాల్లో భాగంగా పేదలకు గృహనిర్మాణాలను వేగవంతంగా నిర్మించుకోవాలని ప్రత్యేక అధికారి పరమేశ్వరరావు లబ్ధిదారులకు సూచించారు. బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, వీఆర్‌ఓలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. మండలంలో మంజూరైన ఇళ్లన్నీ వంద శాతం పూర్తి చేయించాలని, నిర్లక్ష్యం చేయవద్దన్నారు. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయించడంలో వెలుగు సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఔట్లలో విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి నిర్మాణాలను మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. ఎంపీడీఓ నరసింహులు, హౌసింగ్ ఏఈ నిర్మల్‌బాబు, ఈఓఆర్‌డీ సుభాకర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ సామాజిక భవనాన్ని నిర్మించాలి

మార్కాపురం టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య, బహుజన సైన్యం అధ్యక్షుడు జనుమాల నాగయ్య, బీఎస్పీ ఇన్‌చార్జి సంద్రపాటి కాలేబు అన్నారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో అంబేడ్కర్ భవన నిర్మాణం కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే రిలే దీక్షల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. జూలై 3 నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు ప్రారంభమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో కిశోర్, గురవయ్య, నూతలపాటి రాజు పాల్గొన్నారు.

మార్కాపురం తహసీల్దార్‌గా శ్రీనివాసరెడ్డి

మార్కాపురం టౌన్: మార్కాపురం తహసీల్దార్‌గా ఎస్.శ్రీనివాసరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, భాగ్యలక్ష్మి, పర్వీన్‌తో పాటు సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ పరంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. స్పందనలో ప్రజలు ఇచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ కార్యక్రమాలను అమలు చేయాలని కోరారు. ఈయన నెల్లూరు జిల్లా ఉదయగిరి నుంచి పదోన్నతిపై మార్కాపురం తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఇప్పటి వరకూ భాగ్యలక్ష్మి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.

మెరుగైన సేవలు అందించటమే లక్ష్యం

పెద్దదోర్నాల: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటమే తమ లక్ష్యమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ నారాయణశర్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన భవనాన్ని బుధవారం ప్రారంభించారు. దేశంలో 217 సంవత్సరాల క్రితం తమ బ్యాంకు ప్రారంభం అయిందని తెలిపారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేఫ్ కుల్బి, ఆర్ఎం సూర్యప్రకాష్, బ్రాంచి మేనేజర్ శంకర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత



అందుకుంటున్న వైఎస్సార్ బీమా నగదు

మార్కాపురం: పట్టణంలోని ఎస్సీ, బీసీ కాలనీలో నివాసం ఉంటున్న మహిళ జలుకూరి వెంకట రమణ మృతి చెందటంతో ఆమె కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పథకం కింద 10 వేల రూపాయలను బుధవారం వార్డు ఇన్‌చార్జి ఉత్తమకుమార్ అందచేశారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగాలకు ఇద్దరు ఎంపిక

మార్కాపురం టౌన్: పట్టణంలోని నేతాజీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఏడీఓ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు తారక బ్రహ్మం, కాశిరెడ్డిలు బుధవారం తెలిపారు. మేడం వెంకటేష్ సికింద్రాబాద్ డివిజన్, బొమ్మన బోయిన శివలు నెల్లూరు డివిజన్ ఏడీఓలుగా ఎంపికైనట్లు చెప్పారు. వీరిని అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న మిల్లర్ బుజ్జి

దర్శి: నగర పంచాయతీలోని పటమటి బజారులో మంగళవారం రాత్రి మృతి చెందిన చింతపట్టు కోటేశ్వరరావు (75) కుటుంబ సభ్యులకు పుట్టబజార్‌కు చెందిన వైఎస్సార్ సీపీ నేత మిల్లర్ బుజ్జి బుధవారం రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశాడు. మృతదేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఏఐటీయూసీ నాయకుల నివాళి

చింతపట్టు కోటేశ్వరరావు మృతికి ఏఐటీయూసీ, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కోటేశ్వరరావు మృదేహంపై ఏఐటీయూసీ జెండా, పూల దండలు వేసి నివాళులర్పించారు. సీపీఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి మాడపాకుల రమేష్‌బాబు, కోటం చెట్టి హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, కల్లూరి చిన్న ఆంజనేయులు, పి. రామయ్య, ఊరుబిండి వెంకటేశ్వర్లు, ఉప్పు వెంకటేశ్వర్లు, జగన్, చెన్నూరి హనుమంతరావు పాల్గొన్నారు.

కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న దుర్గారెడ్డి

దర్శి: పాతకమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. గతంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ రూ.10 లక్షలు మంజూరు చేశారు. సర్పంచ్ బొట్ల వెంకయ్య, పాపిరెడ్డి పాలెం సర్పంచ్ ముచ్చుమారి వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలంకకు తరలిన భక్తులు



వాహనాల వద్ద రద్దీగా ఉన్న భక్తులు

యర్రగొండపాలెం: పాలంక వీరభద్రస్వామి తిరునాళ్లకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు బుధవారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తొలిఏకాదశి సందర్భంగా గురువారం భక్తులు స్వామికి ప్రత్యేకంగా పూజలుచేసి నైవేద్యం అందిస్తారు. స్వామిని దర్శించుకోవటానికి వెళ్లే భక్తులకు ప్రత్యేకంగా మండలంలోని గంజివారిపల్లెలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మలేరియా జ్వరం రాకుండా వైద్యులు ముందు జాగ్రత్త చర్యల కింద భక్తులకు మందులు అందజేస్తున్నారు. పాలంకలో కూడా వైద్యశిబిరం ఏర్పాటు చేస్తామని వైద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

పోలీసు కుటుంబాల ఆరోగ్యంపై శ్రద్ధ

పొదిలి: పోలీసు ఉద్యోగుల కుటుంబాల పట్ల ఎస్పీ మల్లికా గర్గ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎస్సై మల్లికార్జున తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్లో పోలీసు ఉద్యోగుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఆరోగ్య పరంగా ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే సంప్రదించాలని కోరారు. బక్రీద్ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై మల్లికార్జున కోరారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు.

ప్రోత్సాహకాల పంపిణీ

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్‌లో పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థి ఏఆర్ ఎస్సై మద్దిరాల చిన్న మల్లిఖార్జున, పెద్ద మల్లిఖార్జున తండ్రి పెద్ద సోమయ్య జ్ఞాపకార్థం పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. బేస్తవారిపేట జెడ్పీ బాలుర, బాలికల హైస్కూల్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 30 మంది విద్యార్థులకు రూ.30 వేల నగదు పురస్కారాలు అందజేశారు. మార్కాపురం డిప్యూటీ డీఈఓ చంద్రమౌళీశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువున్న విద్యార్థులను ప్రోత్సహించడం సంతోషదాయకమన్నారు. కంభం, బేస్తవారిపేట ఎంఈఓలు బి. మాల్యాద్రి, సీహెచ్ రమణారెడ్డి, హెచ్ఎంలు ఎంఎస్ శర్మ, కర్నాటి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

పండగలను సంతోషంగా జరుపుకోవాలి

- ఎమ్మెల్యే కేపీ, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె



ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ ప్రజలు తొలిఏకాదశి, బక్రీద్ పండగలను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిలు కోరారు. నియోజకవర్గ ప్రజలు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. తొలి పండగ తొలి ఏకాదశిని హిందూ సోదరులు, పవిత్రమైన బక్రీద్ పండగను ముస్లింలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

నలుగురు జూదరుల అరెస్టు

- రూ.2.50 లక్షల నగదు స్వాధీనం



జూదరులతో ట్రైనీ ఎస్పీ అంకితా సురానా

మార్కాపురం: మండలంలోని గజ్జలకొండ పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ట్రైనీ ఎస్పీ అంకితా సురానా బుధవారం తెలిపారు. వీరి నుంచి 2.50 లక్షల రూపాయల నగదు, 3 బైకులు, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మద్దిశెట్టి



ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ నియోజకవర్గ ప్రజలకు బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు. బక్రీదు పండుగ త్యాగానికి ప్రతీక అన్నారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

పొదిలి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకంతో ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని మండల సచివాలయాల కన్వీనర్ల అధ్యక్షుడు పేరం సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి అన్నారు. బుధవారం పొదిలి మండలం కుంచేపల్లి, మల్లవరం, సూదనగుంట గ్రామాల్లో జగనన్న సురక్ష పథకం సర్వే ప్రారంభించారు. అర్హత ఉన్న ప్రభుత్వ పథకాలు అందుకోలేక పోతుతున్న వారందరికీ లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష పథకం అమలు చేస్తోందన్నారు. అనంతరం గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గృహసారథులు ప్రతి ఇంటిని దర్శించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కురిచేడు: అర్హత ఉండి చిన్న చిన్న పొరపాట్ల వలన ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందని వారిని గుర్తించి వారికి అడ్డంకులు తొలగించి పథకాలు అందించటమే జగనన్న సురక్ష లక్ష్యమని ఈఓఆర్డీ ఆర్‌వీఎస్ ప్రసాదరావు తెలిపారు. పడమర గంగవరంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారికి పథకాలు అందటంలో గల ఇబ్బందులను అడిగి తెలుసుకుని నమోదు చేయాలన్నారు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్లు వచ్చిన అప్లికేషన్లను రిజిస్టర్ చేసి వాటికి టోకెన్ జనరేషన్ చేసి లబ్ధిదారులకు అందజేయటం తోపాటు కన్సాలిడేటెడ్ రిపోర్ట్‌లు పంపించడంపై అవగాహన కలిగించారు. రికార్డులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఎంఆర్పీ ధరలకే విత్తనాలు విక్రయించాలి

పుల్లలచెరువు: విత్తనాలను ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి పేర్కొన్నారు. బుధవారం వ్యవసాయాధికారి పుల్లలచెరువు, ముటుకుల గ్రామాల్లోని విత్తన దుకాణాలను ఏఓ నిర్మలాదేవి ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఏడీ రమాదేవి మాట్లాడుతూ ఎంఆర్పీ ధరలకే విత్తనాలను విక్రయించాలన్నారు. విత్తన నిల్వలను, ధరలను చూపించే బోర్డులను తప్పని సరిగా దుకాణాల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. విత్తనాలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేని సుమారు లక్ష రూపాయల విలువ కలిగిన విత్తనాలను నిలుపుదల చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లుగా ఉంటే రైతులు తమకు సమాచారం అందజేయాలన్నారు. ఏవో నిర్మిలాదేవి, వీఏఏలు ఆర్. కొండానాయక్, కె. కొండానాయక్ పాల్గొన్నారు.

బూచేపల్లి శుభాకాంక్షలు



బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



నుసుం వెంకట నాగిరెడ్డి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి బక్రీదు శుభాకాంక్షలు తెలియజేశారు. దయ, ప్రేమ, కరుణ కలిగి ఉండటమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం అన్నారు.

కురిచేడు: మండల ప్రజలకు జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి తొలిఏకాదశి, బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన కేంద్ర బృందం

ముండ్లమూరు (తాళ్లూరు): మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సెంట్రల్ నోడల్ అధికారి జలశక్తి అభయాన్ డైరెక్టర్ ట్రైబల్ ఎఫైర్స్ న్యూఢిల్లీ మనోజ్‌బాపన, టెక్నికల్ అధికారి పి. యాదయ్య, ప్రాజెక్టు డైరెక్టర్ కె. శీనారెడ్డి చేపట్టిన పనులను పరిశీలించారు. నాగంబొట్లపాలెం, తాళ్లూరు గ్రామాల్లో పండ్ల తోటల పెంపకం, పంట కాలువలో పూడికతీత పనులును వారు బుధవారం పరిశీలించారు. పండ్ల తోటల వలన కలిగే ప్రయోజనాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. తాళ్లూరు, నాగంబొట్లపాలెం సర్పంచ్‌లు ఎం. చార్లెస్ సర్జన్, చిమట సుబ్బారావు, సొసైటీ ప్రెసిడెంట్ శనివారపు శ్రీనివాసరెడ్డి, తాళ్లూరు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, ఏపీఓ మురళి, ఈసీ ప్రసాద్, తదితర అధికారులు పాల్గొన్నారు.

బైక్‌లు ఢీ.. ఇరువురికి గాయాలు

దర్శి: మండలంలోని బొట్లపాలెం వద్ద రెండు బైకులు ఢీకొని ఇరువురికి గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బొట్లపాలెం గ్రామానికి చెందిన పి. వీరారెడ్డి పొలం నుంచి గడ్డిమోపుతో రోడ్డుపైకి వస్తున్నాడు. అదే సమయంలో దర్శి నుంచి తాళ్లూరు మండలం తోట వెంగన్నపాలెం గ్రామానికి చెందిన గోపిశెట్టి వెంకటేశ్వర్లు ద్విచక్రవాహనంపై తన స్వగ్రామం వెళుతుండగా రెండు బైకులు ఢీకొన్నాయి. ఇద్దరినీ ఒంగోలు జీజీహెచ్‌కు రిఫర్ చేశారు.

గో సంరక్షణ చట్టం అమలు చేయండి

గిద్దలూరు రూరల్: గో సంరక్షణ చట్టం అమలు చేయాలని స్థానిక విశ్వహిందూ పరిషత్ నిర్వాహకులు బుధవారం తహసీల్దార్ డి.సీతారామయ్యకు, ఎస్సై బ్రహ్మనాయుడును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో జరుగుతున్న గో వధను అధికారులు అడ్డుకోవాలని వారు కోరారు. యర్రారెడ్డి, బూజుమేకల రాజు, మారుతీ ప్రసాద్ పాల్గొన్నారు.